RNI.No. TELTEL/2010/32434

అక్షరతేజం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

TELANGANA RISING 2047

సంపుటి :12 సంచిక : 102 | ఆదివారం 16 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

ఒక గంట సమయం ఇవ్వండి..

- యువతను కోరిన మోదీ
- నక్సలిజాన్ని విజయవంతంగా నిర్మూలించాం
- 'బిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు
- తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు
- మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలి
- గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు
- దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి.
- విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్

2లో

తెలంగాణలో సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

- 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోంది
- తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నాం
- వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించాం
- రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుంది
- రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు
- రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు
- ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు
- కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో

సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు.

అవినీతిని అస్సలు ఉపేక్షించవద్దని సీఎం విజయ్ పిలుపు

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ చెన్నైలోని చరిత్రాత్మక ఫోర్ట్ సెయింట్ జార్జ్ ప్రాంగణంలో నిర్వహించిన తన తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు.

2

అరుణాచల్‌ప్రదేశ్‌లో వరద బీభత్సం.. నలుగురి మృతి, ఆర్మీ సిబ్బంది గల్లంతు.

ప్రజల అవసరాలే పరమావధిగా పాలన సాగిస్తున్నాం

2

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

అలా ఉండుంటే.. పీవోకే ప్రజలు జమ్మూ కశ్మీర్‌లో విలీనం కోరుకునేవారు: ఒమర్ అబ్దుల్లా

వార్త 2లో

నెలాఖరులోగా మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి

2

రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. ఈరోజు(శనివారం) అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు.

2

చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును నిర్మించగలరు: కవిత

చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

దేశంలో మరే రాష్ట్రంలో సన్న బియ్యం ఇవ్వడం లేదు: ఉత్తమ్

హైదరాబాద్: తెలంగాణ చరిత్రలో ఈ రోజు ప్రత్యేకమైనదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం ప్రారంభించామని, 3.42 కోట్ల మందికి కోటి 6 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియంలో బహిరంగ సభకు సిఎం, మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. గత ప్రభుత్వం పదేళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని, బిఆర్ఎస్ హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని ఉత్తమ్ విమర్శించారు. దొడ్డు బియ్యాన్ని తినలేక కిలో 10 రూ.కి అమ్ముకునేవారని ఎద్దేవా చేశారు.

ఒక గంట సమయం ఇవ్వండి..

యువతను కోరిన మోదీ

నక్సలిజాన్ని విజయవంతంగా నిర్మూలించాం

'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు

తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు

మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలి

గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు

దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి.

విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్

ఢిల్లీ, అన్వేషణేత్రం ప్రతినిధి

ఆగస్టు 15: 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ... 'దిమాగీ నక్సల్స్' పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అడవుల్లో ఆయుధాలు పట్టిన నక్సలిజాన్ని విజయవంతంగా నిర్మూలించామని, సాయుధ నక్సల్స్

కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారని ప్రధాని అన్నారు.'దిమాగీ నక్సల్స్' ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని, సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారని ప్రధాని మోదీ తెలిపారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని మోదీ సూచించారు. 3,500 మందికి పైగా భద్రతా సిబ్బంది నక్సలిజం పోరాటంలో అమరులయ్యారని, ఇది యుద్ధాల్లో ప్రాణాలు కోల్పోయిన వారికంటే ఎక్కువని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు. 'నేను అందరినీ ఒక సాయం చేయాలని అడుగుతున్నాను. జనగణన విషయంలో ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో మీరు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం' అని మోదీ పేర్కొన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువతకు తీపి కబురు చెప్పారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సదుపాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. గడిచిన కొన్నేళ్లలో దేశంలో 650కి పైగా కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జాతీయ విద్యా విధానం ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాలు కూడా భారత్‌లోకి వస్తున్నాయని, మన యువత స్వదేశంలోనే విదేశీ డిగ్రీలు పొందే అవకాశం లభించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

అవినీతిని అస్సలు ఉపేక్షించవద్దని సీఎం విజయ్ పిలుపు

చెన్నై, అన్వేషణేత్రం ప్రతినిధి

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ చెన్నైలోని చరిత్రాత్మక ఫోర్ట్ సెయింట్ జార్జ్ ప్రాంగణంలో నిర్వహించిన తన తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రసంగం ప్రారంభంలోనే జెన్ జీ (+వఱ్గ) యువతను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ 'వణక్కమ్ జెన్ జీ' అని పలకరించడం అందరి దృష్టినీ ఆకర్షించింది. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న నా తమిళ బంధువులకు, జెన్ జీ మిత్రులకు నా వణక్కమ్' అని విజయ్ పేర్కొన్నారు. ఈ వేడుకలో విజయ్ తల్లిదండ్రులు ఎస్.ఎ. చంద్రశేఖర్, శోభలతో పాటు నటి త్రిష మొదటి వరుసలో ఆసీనులయ్యారు.

అరుణాచల్‌ప్రదేశ్‌లో వరద బీభత్సం.. నలుగురి మృతి, ఆర్మీ సిబ్బంది గల్లంతు.

ఇంటర్నెట్ డెస్క్:

అరుణాచల్‌ప్రదేశ్‌లో భారీ వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఎగువ సుబన్‌సిరి, దిబాంగ్ వ్యాలీ జిల్లాల్లో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు.ఎగువ సుబన్‌సిరి జిల్లాలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో నలుగురు మృతి చెందారు. ఘటన జరిగిన ప్రాంతంలో సహాయక చర్యలు మొదలయ్యాయి. భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు సహాయక బృందాలకు సవాలుగా మారాయి. ఇక, దిబాంగ్ వ్యాలీ జిల్లాలో ఆకస్మిక వరదలు సంభవించడంతో ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు సమాచారం. వారిని గుర్తించేందుకు సైన్యం, స్థానిక యంత్రాంగం గాలింపు చర్యలు చేపట్టాయి,.వరద ప్రవాహం తీవ్రంగా ఉండటంతో పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వర్షాల కారణంగా నదులు, వాగుల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. గల్లంతైన సైనికుల కోసం గాలింపు కొనసాగుతోంది. భారీ వర్షాల నేపథ్యంలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

తెలంగాణలో సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోంది

తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నాం

వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించాం

రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుంది

రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు

రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు

ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు

కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషణేత్రం ప్రతినిధి

సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని

నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు. కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమూరు పూర్తి చేసి నీరందిస్తామని తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇళ్లకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందజేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ఉన్నామని చెప్పుకొచ్చారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,2 విడతల్లో 5.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లు నిర్మించి అందించనున్నామని తెలియజేశారు.దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన జరిగిందని.. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేర్చిందని తెలిపారు. కొత్తగా 2.50లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. సినీ కార్మికుల సంక్షేమం కోసం త్వరలో బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యా సూచీలో 21 నుంచి 14వ స్థానానికి తెలంగాణ చేరిందని రేవంత్ తెలిపారు. నియోజకర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, 100కు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు నిర్మించే యోచనలో ఉన్నామని చెప్పారు. అక్రమాలు జరగకుండా ౨+రూజని ప్రక్షాళన చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రజల అవసరాలే పరమావధిగా పాలన సాగిస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..

ఖమ్మం: అన్వేషణేత్రం ప్రతినిధి

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని భట్టి చెప్పుకొచ్చారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.మరోవైపు, అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులకు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

నెలాఖరులోగా మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం,

రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. ఈరోజు(శనివారం) అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీళ్ల దగ్గర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.రైతులు ఎవరూ కూడా దిగులు పడొద్దని.. మీ భూముల్లో పైప్‌లైన్ వేసిన మరలా పూడ్చి ఇస్తామని మంత్రి చెప్పారు. యథావిధిగా మళ్లీ వ్యవసాయం చేసుకోవచ్చని అన్నారు. పినపాకకి నీళ్లు ఇవ్వకుండా ఖమ్మంకి తీసుకెళ్లటం బాధగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు ఎటువంటి రాజకీయాలు చేసినా నెలాఖరుకు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా మౌలాలి హెచ్ బి కాలనీ విజ్ఞాన్ గ్రామర్ హైస్కూల్ మరియు చిలికానగర్ ఉప్పల్ లో స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరితో కలిసి డైరెక్టర్ శ్రీమతి చింతల నిర్మల రెడ్డి గారు జాతీయ పతకాన్ని ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు.. ముందుగా అమర వీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు..అనంతరం కార్యక్రమాన్ని గురించి ప్రసంగిస్తూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా మనకు లభించిన స్వాతంత్రాన్ని గౌరవిస్తూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యత సమగ్రత అభివృద్ధి కోసం మనందరం కలిసి ముందుకు సాగాలని అన్నారు.. స్వేచ్ఛను కాపాడుతూ మన బాధ్యతతో నడుచుకుంటూ అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం కావాలి.. దేశం కోసం ప్రాణ త్యాగాలు అర్పించిన అమరవీరులకు ఘన నివాళులు.. పిల్లలు అందించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.. ఈ కార్యక్రమంలో భజని ఉపాధ్యాయులు మరియు పిల్లలు పాల్గొన్నారు.. మీ.

శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు..

విజ్ఞాన్ గ్రామర్ హైస్కూల్ మరియు శ్రీ సాయి గ్రామర్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్..

సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో ఇక జాప్యం వద్దు

భూసేకరణను వేగవంతం చేసి డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు పూర్తి చేయాలి

ఈ నెలాఖరులోగా ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేసేలా చర్యలు

వచ్చే ఏడాది జూన్ నాటికి మూడు లక్షల ఎకరాలకు సాగునీరు

మారెళ్లపాడు ఎత్తిపోతల పనులను వేగవంతం చేయాలి

రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తాం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం,మణుగూరు ఆగస్టు 15 (అన్వేష్ నేత్రం) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో ఇక ఎలాంటి జాప్యం లేకుండా భూసేకరణను వేగవంతం చేసి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. అశ్వాపురం మండలం బిజీ కొత్తూరు వద్ద సీతారామ ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్ పనులు, ఇతర నిర్మాణ పనుల పురోగతిని ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారామ ఎత్తిపోతల పథకం పంపును ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేశారు.సీతారామ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని, సేకరించిన భూములను రైతులు వెంటనే సంబంధిత అధికారులకు అప్పగించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. భూములు అప్పగించిన వెంటనే రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో భూసేకరణకు అవసరమైన నష్టపరిహారాన్ని చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు సహకరించాలని కోరారు. పైప్‌లైన్ ఏర్పాటు చేసిన భూముల్లో పనులు పూర్తయిన అనంతరం రైతులు భూమి పైభాగంలో తిరిగి వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. రైతులకు అవసరమైన నష్టపరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. కొంతమంది రైతుల కారణంగా పెద్ద సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టు పనులు నిలిచిపోకూడదని అన్నారు. ఎక్కువ మంది రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా సాగునీటి ప్రాజెక్టు పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయడం ద్వారా సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. నాగార్జునసాగర్ ఆయకట్టుకు అదనంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా కొత్తగా సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా వేలాది మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని, ప్రాజెక్టు ప్రయోజనాలను రైతులకు అందించేందుకు భూసేకరణను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు సమన్వయంతో పనిచేసి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి నీటిని విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే కొంత ఆలస్యం జరిగిందని, ఇకపై ఒక్కరోజు కూడా జాప్యం లేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



గోదావరిలో ప్రవాహం ఉన్నప్పుడే నీటిని ఎత్తిపోసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే సమయంలో సీతారామ ప్రాజెక్టు నీరు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. తుమ్మల చెరువు నిండడం ద్వారా సాగునీటి ప్రయోజనాలతో పాటు పర్యాటక అభివృద్ధికి కూడా అవకాశం ఏర్పడుతుందన్నారు. బూర్గంపాడు మండలంలో సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందించి సుభిక్షంగా పంటలు పండించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆగస్టు నుంచే ఆరుతడి పంటలకు నీరు అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. పనులు ఇంకా పూర్తి కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, భూసేకరణతో పాటు నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు అవసరమైన నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని రైతులకు వివరించారు. భూసేకరణను వేగవంతం చేసేందుకు రైతులు సహకరించాలని కోరారు. ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి రైతులే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించాలని రైతులతో మంత్రి అన్నారు. వందల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు పనులు కొంతమంది రైతుల కారణంగా నిలిచిపోవడం సమంజసం కాదని మంత్రి అన్నారు. కొంతమంది కోసం ఎక్కువ మంది రైతులకు కలిగే ప్రయోజనాలను వదులుకోలేమని స్పష్టం చేశారు. రైతులకు నష్టం కలగకుండా నష్టపరిహారం చెల్లిస్తూ భూసేకరణను పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి సాగునీటిని అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ విస్తరణలో విశిష్ట సేవలు..

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా డా. కొమరం లక్ష్మణరావుకు ప్రశంసా పత్రం అందజేత

మణుగూరు ఆగస్టు 15 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు రైతులకు అందిస్తున్న విశిష్ట సేవలు, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాల అమలులో చూపుతున్న ప్రతిభ, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడంలో చేసిన కృషికి గుర్తింపుగా మణుగూరు వ్యవసాయ విస్తరణ అధికారి డా. కొమరం లక్ష్మణరావు ఉత్తమ

వ్యవసాయ విస్తరణ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సంయుక్తంగా డా. కొమరం లక్ష్మణరావుకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.రైతులకు ప్రభుత్వ వ్యవసాయ పథకాలను చేరువ చేయడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు పరిచయం చేయడం, పంటల సాగులో మెరుగైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం, రైతులకు సకాలంలో సలహాలు, సూచనలు అందించడం వంటి సేవలకు గుర్తింపుగా ఈ ప్రశంసా పత్రం లభించింది.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు డా. కొమరం లక్ష్మణరావును అభినందించారు.

ఎల్బీనగర్ నియోజకవర్గం:-

80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్, హయత్నగర్ డివిజన్, లెక్చరర్స్ కాలనీ డివిజన్, నాగోల్ డివిజన్, జి ఎస్ ఐ డివిజన్, ఎల్బీనగర్ చౌరస్తా లలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగరవేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి గారు ... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామిగౌడ్, లెక్చరర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కళ్ళెం నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర మహేందర్, సీనియర్ నాయకులు ఇరిగి రమేశ్, యువనాయకులు జక్కిడి సత్యతేజ రెడ్డి, విఠల్ రెడ్డి, పృథ్వీరాజ్, శ్యామ్ సుందర్ రెడ్డి, చుక్క వెంకటేష్, పుల్లయ్య, ప్రకాష్, ఆంజనేయులు,జకీర్, యాదగిరి, వెంకట్ సాయి, కుషాల్ తదితరులు పాల్గొన్నారు

నల్లగొండను అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతా: కోమటిరెడ్డి

అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి --- నల్లగొండ నీటి కష్టాలు తీర్చి, మౌలిక వసతులు బలోపేతం చేస్తాం

నల్లగొండ, ఆగష్టు 15(అన్వేషనేత్రం ప్రతినిధి):

అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో నల్లగొండ జిల్లాను అభివృద్ధిలో తెలంగాణకు ఆదర్శంగా నిలబెట్టడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు శ్వాస ఉన్నంత వరకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే స్వతంత్ర భారతదేశమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అంటే ఏటా ఒక రోజు పండుగ చేసుకోవడం మాత్రమే కాదని, దేశ ప్రగతి కోసం నిజాయితీగా పనిచేయడం, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని అన్నారు. పోరాటాల గడ్డ నల్లగొండ: స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని మంత్రి గుర్తుచేశారు. నల్లగొండ అంటే పోరాటం, త్యాగం, తిరుగుబాటు, ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం తదితరుల పోరాట స్ఫూర్తి జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. "నల్లగొండ నా ఊపిరి. మీ ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు నా శ్వాస ఉన్నంత వరకు పాటుపడతా. నల్లగొండ నీటి కష్టాలు తీర్చేందుకు, అభివృద్ధి బాటలో అగ్రభాగాన నిలబెట్టేందుకు నా సర్వశక్తులూ ధారపోస్తా" అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం వదిలి ఉద్యమంలోకి వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజల కోసం చేసిన పోరాటం, త్యాగమే చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. సంక్షేమానికి పెద్దపీట: ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, సన్నబియ్యం, ఆరోగ్యం, విద్య, రహదారులు, తాగునీటి రంగాల్లో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు 5.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా కింద రూ.715 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. 1.99 లక్షల మందికి నెలకు రూ.51.28 కోట్ల చొప్పున సామాజిక భద్రత పింఛన్లు అందుతున్నాయని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 17,873 ఇళ్లు మంజూరు కాగా, 4,360 గృహాలు పూర్తయ్యాయని వెల్లడించారు. గృహజ్యోతి పథకం ద్వారా 2.56 లక్షల కుటుంబాలకు శూన్య విద్యుత్ బిల్లులు అందుతున్నాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 38,403 మంది పేదలకు రూ.119.11 కోట్ల విలువైన వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ద్వారా 8.73 కోట్ల ప్రయాణాలు నమోదై, రూ.408.20 కోట్ల మేర ప్రయోజనం చేకూరిందన్నారు. 5.42 లక్షల కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేయగా, 81,279 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు చెప్పారు. మౌలిక వసతులపై దృష్టి: రాష్ట్రవ్యాప్తంగా 6,092 కిలోమీటర్ల మేర 441 రహదారుల అభివృద్ధికి రూ.13,006 కోట్ల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ విధాన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి వివరించారు. నల్లగొండ పట్టణానికి 24 గంటల తాగునీరు అందించాలనే లక్ష్యంతో రూ.83 కోట్ల నీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని, అదనంగా రూ.300 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యువ భారత సమగ్ర గురుకుల పాఠశాలల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు రూ.20 కోట్లతో జాతీయ నిర్మాణ అకాడమీ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో నాలుగు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైందని తెలిపారు. నల్లగొండను కేవలం పోరాటాల గడ్డగానే కాకుండా అభివృద్ధిలో తెలంగాణకు ఆదర్శంగా నిలిచే జిల్లాగా తీర్చిదిద్దుతానని మంత్రి అన్నారు. "అమరవీరుల త్యాగాల సాక్షిగా.. నల్లగొండను అగ్రభాగాన నిలబెడతానని మీ బిడ్డగా మాట ఇస్తున్నాను" అని పేర్కొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

జెన్ జెడ్.. జంతర్ మంతర్ నుంచి జార్ఖండ్!

గత 20 రోజులుగా పార్లమెంటుకు మీడియాకు తప్పించుకు తిరుగుతున్న హోంమంత్రి అమిత్ షా ఇక సమాధానం ఇవ్వక తప్పని పరిస్థితి వచ్చింది. ప్రధాన స్రవంతి మీడియా కూడా ఢిల్లీ ఆందోళనలను కవర్ చేయలేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం జరుగుతున్న నిరసనలను బాగా కవర్ చేసింది. ఇది కేవలం బిజెపి ఆడిన నాటకం మాత్రమే. ఒక పక్కన ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ మాత్రం జెన్ జీ దేశ ద్రోహులుకారు, వారి కోర్కెలను, సమస్యలను ప్రభుత్వాలు వినాలని పరిష్కరించాలని మీడియాతో మాట్లాడతాడు. ఇన్ని రకాల ద్వంద్వ ప్రమాణాలు మన రాజకీయ పార్టీలకే సాధ్యం. అందుకే ఈ దేశ యువతకు మన సంప్రదాయపు రాజకీయ పార్టీలపై విశ్వాసం సన్నగిల్లింది. వారు ఏ పార్టీపై కూడా ఆధారపడడం లేదు. తామే స్వతంత్రంగా నాయకత్వం వహించి సమస్యల పరిష్కారానికి ఆందోళనలకు దిగుతున్నారు. సుప్రసిద్ధ భారతీయ ఆంగ్ల కవి, రచయిత రస్కిన్ బాండ్ 'ఎలుకలే గర్జిస్తే..' అంటూ ఒక పద్యం రాశాడు. అందులో అన్ని అలాంటి అసంబద్ధమైన, అసంభవమైన విషయాలే ఉంటాయి. కానీ అంతకంటే చిన్న జీవులైన బొద్దింకలు నేడు దేశ రాజధానిలో గర్జించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేత రాజీనామా చేయించాయి. అంతేకాదు వాటి గర్జన పర్యవసానంగా పరీక్షల చట్టానికి మరిన్ని కోరలు వచ్చాయి. నీట్ యుజి ప్రశ్నాపత్రాల లీకేజీపై దర్యాప్తు ముమ్మరమైంది.అన్నిటికంటే ముఖ్యంగా అచేతనంగా ఉన్న విద్యార్థి యువతలో ఒక చైతన్యం రగిలింది. లాఠీలు, తూటాలు, బారికేడ్లు వారిని ఆపలేకపోయాయి. జంతర్ మంతర్ వేదికగా సాగిన అవినీతి వ్యతిరేక ఉద్యమం ఢిల్లీ పీఠాన్ని గడగడ లాడించింది. కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే నాయకత్వం లో వేలాది మంది యువకులు ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నించారు. దానికి సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్ష ఆజ్యంపోసింది. దరిమిలా పార్లమెంట్ కార్యకలాపాలు స్తంభించిపోయాయి. నీట్ బాధిత కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం కూడా వారి మరొక డిమాండ్. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించే చట్టం 2024లో వచ్చినా అది సక్రమంగా అమలు కాలేదు. ఇప్పుడు దానికి మరికొన్ని క్లాసులు జోడించి లీకేజీ కారకులకు 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, పది కోట్ల జరిమానా లాంటివి ఈ చట్టంలో పొందుపరిచారు.కాక్రోచ్ జనతా పార్టీ కేవలం ఒక ఆన్‌లైన్ పార్టీ. కానీ దానికి విపరీతమైన ఫాలోయింగ్ ఉన్నది. సాంప్రదాయ పార్టీలపై విశ్వాసం కోల్పోయిన యువత సిజెపిపట్ల ఆకర్షణతో దానికి మద్దతు ప్రకటించి ప్రాణాలకు తెగించి జంతర్ మంతర్ వద్ద ఆందోళనలో పాల్గొన్నది. ప్రధాన స్రవంతి మీడియా దానికి ప్రచారం కల్పించలేదు. బిజెపి, దాని అనుబంధ శాఖలు ఈ ఉద్యమంపై దేశద్రోహం ముద్ర వేశాయి. వారిని అరాచక శక్తులుగా, సంఘ వ్యతిరేకులుగా ప్రచారం చేశాయి. కానీ సిజెపి కేవలం తమ శక్తియుక్తులన్నీ విద్యామంత్రి రాజీనామా నీట్ బాధితులకు పరిహారంపైనే నిలిపి అందులో విజయం సాధించింది. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా జరగాలనేదే వారి ఆకాంక్ష. ఎందుకంటే కొంతకాలంగా దేశంలో పరీక్షలు తమ పవిత్రతను కోల్పోయాయి, అపహాస్యమయ్యాయి. ప్రశ్నాపత్రాల లీకేజీ సర్వసాధారణమైపోయింది. పర్యవసానంగా వ్యవస్థపైనే విద్యార్థులు, యువత నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఉద్యోగార్థులకు కూడా ఇదే రకమైన అనుభవాలు కలిగాయి. ఇదంతా సిజెపికి కలిసొచ్చిన అంశం. అందుకే వారు తెగించి ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. పెల్లెట్లు, మేకులతో కూడిన లాఠీలు వారి మనోధైర్యం ముందు నిలువలేదు. అందుకే ఏ పార్టీలు ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా సిజెపి తన ఆందోళనను విజయవంతం చేయగలిగింది. దేశానికి ఒక మంచి సందేశాన్ని ఇచ్చింది. ఇప్పుడు జెన్‌జీ ఉద్యమాలు దేశవ్యాప్తమయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలల మూసివేతకు నిరసనగా, జాబ్ క్యాలెండర్ అమలు కోసం నోటిఫికేషన్ల విడుదలపై ఉద్యమాలకు యువత పథకాలు రచిస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ జెన్ జీ యువత ప్రజా వ్యతిరేక విధానాలు అమలుపరచుతున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించడానికి ఆలోచిస్తున్నట్లు వింటున్నాం. ఇక మరికొన్ని రాష్ట్రాల్లో కూడా యువత అప్రమత్తమై ప్రభుత్వాలను, వాటి అవినీతి కార్యకలాపాలను నిలదీయడానికి రోడ్లమీదకు రానున్నట్లు చదువుతున్నాము. ముఖ్యంగా విద్యా విధానంలో సంస్కరణలు, పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీకేజీ, అవినీతి వీరి ప్రధాన అంశాలు కాబోతున్నాయి. ట్రిబ్యునల్ సంస్కరణలు హర్షణీయం తూర్పు భారతంలోని జార్ఖండ్ రాష్ట్రం నేడు అట్టుకుతున్నది. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా అక్కడ పెద్దఎత్తున యువత ఆందోళనలు నిర్వహిస్తున్నది. తొమ్మిది రోజులకుపైగా జార్ఖండ్ లోక తాంత్రిక్ క్రాంతికారి మోర్చా నాయకుడు దేవేంద్రనాథ్ మెహతో నిరాహార దీక్ష చేస్తూ 10.5 కిలోల బరువు తగ్గాడు. సోమవారం నాడు జరిగిన నిరసనల్లో పోలీసులు లాఠీచార్జికి పాల్పడ్డారు. రాంచి లోని జైపాల్ సింగ్ ముండా స్టేడియం వద్ద నిరసనకారులు తమ ఆందోళనలు నిర్వహిస్తున్నారు. వారిపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి బాబులాల్ మరాండి ఈనెల 11వ తేదీన రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. పోలీసులు బాష్పవాయు గోళాలు, నీటి ఫిరంగులు వాడడంతో యువకులు మరింత రెచ్చిపోయారు. బారికేడ్లను లెక్కచేయలేదు. వాటిపైనే నృత్యాలు చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. వారు బలంగా ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా అరెస్టు చేయడం జరిగింది. ప్రభుత్వం కూడా మూడు పరీక్షల రద్దుకు నిర్ణయించింది.

సింగరేణికి మరో ఆరు గనులు!

హైదరాబాద్,

సింగరేణి సంస్థ ప్రారంభించిన కొత్త గనులు ఉత్పత్తిలో దూసుకుపోతున్నాయి. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ప్రారంభించిన నాలుగు గనుల నుంచి సంస్థ 22 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. దీంట్లో ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ నుంచి 10 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగా..అలాగే కొత్తగూడెంలోని వీకే ఓసీ నుంచి 6.5 మిలియన్ టన్నులు, ఇల్లందులోని జేకే ఓసీ నుంచి 3.5 మిలియన్ టన్నులు, మంచిర్యాల జిల్లాలోని గోలేటీ ఓపెన్‌కాస్ట్ నుంచి 3 మిలియన్ టన్నుల చొప్పున బొగ్గును ఉత్పత్తిచేసింది. ఉత్పత్తిని పెంచుకోవడం కోసం కొత్తగా ఆరు బ్లాక్‌లను కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. వీటిలో చెన్నూరు సౌత్‌బ్లాక్, చింతగూడెం, వెంకటాపూర్, కోయగూడెం సహా మరో రెండు కోల్‌బ్లాక్‌లు ఉన్నాయి. ఈ ఆరు బ్లాక్‌లతో మరో 500 మిలియన్ టన్నుల బొగ్గును అధికంగా ఉత్పత్తి చేయవచ్చని సంస్థ అంచనావేసింది. ప్రస్తుతం రోజుకు 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తుండగా, ఈ ఆరు బ్లాక్‌లతో 100 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని సంస్థ సీఎండీ ఎన్ బలరాం ధీమాను వ్యక్తంచేశారు.

చెన్నై షాపింగ్ మాల్‌లో ధమాకా ఆఫర్లు

హైదరాబాద్,

: ప్రముఖ దుస్తుల విక్రయ సంస్థ చెన్నై షాపింగ్ మాల్.. దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని ట్రిపుల్ ధమాకా ఆఫర్లను ప్రకటించింది. జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో రూ.1,051 నుంచి రూ.2,625 లోపు ధర కలిగిన రెడీమేడ్ వస్త్రాల కొనుగోలుపై 6.25 శాతం తగ్గింపును ఇస్తున్నది. దీంతోపాటు ట్రిపుల్ ధమాకాలో భాగంగా స్పాట్‌గిఫ్ట్, కాంబో ఆఫర్లు, డిస్కౌంట్ కూడా అందిస్తున్నది. ఈ పండుగ వేళ మహిళలు, పురుషులతోపాటు అన్ని వయస్సు కలిగిన వారికి లక్షల డిజైన్ల వస్త్రాలను తగ్గింపు ధరతో విక్రయిస్తున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది.

తీసుకున్నది 8,100 కోట్లు.. ఇచ్చేది 2,400 కోట్లే..

కాంగ్రెస్ నేత కంపెనీకి 5,700 కోట్ల రుణ మాఫీ!

హైదరాబాద్,

గాయత్రి ప్రాజెక్ట్స్ బెయిలౌట్‌తో బీజేపీ-కాంగ్రెస్ బంధం మరోసారి బట్టబయలైంది. అధికారం ఎవరిదైనా అంతిమంగా మనదే రాజ్యం అన్నట్టు ఈ సంప్రదాయ రాజకీయ ప్రత్యర్థుల మధ్య లోపాయికారి ఒప్పందాలు నడుస్తున్నాయి. ఓ కాంగ్రెస్ సీనియర్ నేత ప్రమోట్ చేస్తున్న గాయత్రి ప్రాజెక్ట్స్.. బ్యాంకులకు రూ.8,100 కోట్లు బకాయిపడి చేతులెత్తేసింది. ఈ లోన్లను వసూలు చేసుకునేందుకు నానా తంటాలు పడిన బ్యాంకర్లు.. చేసేదేమీ లేక న్యాయ పోరాటానికీ దిగారు. ఏండ్లు గడిచాక మేము ఇంతే ఇవ్వగలమని యాజమాన్యం చెప్పడం.. అదే మహాభాగ్యం అన్నట్టు బ్యాంకులు అంగీకరించడం.. చకచకా జరిగిపోయాయి. చివరకు చూస్తే బ్యాంకులకు వాటిల్లిన నష్టం రూ.5,700 కోట్లు. సామాన్యులు పైసా ఎగ్గొట్టినా ఊరుకోని బ్యాంకర్లు.. చిన్న-సన్నకారు రైతులకు రూపాయి రుణాన్ని కూడా మాఫీ చేయని అదే బ్యాంకర్లు.. కార్పొరేట్లకు మాత్రం వేల కోట్ల రుణాలను వదిలేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దలు చేష్టలుడిగే చూస్తున్నారు.

ఇదీ సంగతి..

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణ బకాయిల సెటిల్మెంట్‌కు గత వారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ ధర్మాసనం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థలైన కెనరా, బీవోబీ, పీఎన్‌బీ తదితర బ్యాంకుల నుంచి గాయత్రి ప్రాజెక్ట్స్ రూ.8,100 కోట్ల లోన్లు తీసుకుని ఎగవేసింది. కెనరా బ్యాంక్ రుణం వాటానే 24 శాతానికి సమానం. తర్వాత బీవోబీ (18%), పీఎన్‌బీ, ఐడీబీఐ బ్యాంక్ (11% చొప్పున)లున్నాయి. కాగా, రూ.2,400 కోట్ల వన్-టైం సెటిల్మెంట్ ప్లాన్‌తో ప్రమోటర్లు ముందుకు రాగా, దీనికి 97 శాతం బ్యాంకర్లు అంగీకరించారు. దీంతో చెల్లింపులకు ఎన్‌సీఎల్‌టీ 90 రోజుల గడువిస్తూ కేసును సెటిల్ చేసేసింది. రికవరీ రేటు 30 శాతమే.

అమ్ముడుపోని ఆస్తులు

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణాలు తీసుకున్నప్పుడు బ్యాంకుల వద్ద తనఖా పెట్టిన ఆస్తుల్ని కొనేవారే కరువయ్యారు. 2022 నవంబర్ నుంచి 2023 డిసెంబర్ వరకు బయ్యర్ కోసం బ్యాంకులు అన్వేషించినా ఫలితం శూన్యం. 2024 జనవరిలో తనఖా పెట్టిన ఆస్తుల విక్రయానికి బ్యాంకులు సిద్ధమవగా, రూ.474 కోట్లతో ప్రభుత్వ రంగ నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ముందుకొచ్చింది. అయితే ఈ ఆఫర్‌ను బ్యాంకులు తిరస్కరించాయి. చివరకు బ్యాంకులు, గాయత్రి ప్రాజెక్ట్స్ ప్రమోటర్ల మధ్య సంప్రదింపులు సఫలం అవగా, రుణ చెల్లింపుల్లో భాగంగా తనఖా పెట్టిన దాదాపు 13 ఆస్తుల్లో ఏడింటిని అమ్మేందుకు గాయత్రి ప్రాజెక్ట్స్‌కు బ్యాంకులు అప్పగిస్తున్నాయి. ఇక రీ-పేమెంట్ ప్లాన్ కింద ప్రమోటర్ల నుంచి బ్యాంకులకు రూ.750 కోట్లు రానున్నాయి. మరో రూ.450 కోట్లు కంపెనీకున్న ఆర్బిట్రేషన్ క్లెయిముల బకాయిల ద్వారా రానుండగా, బ్యాంకుల వద్ద ఇప్పటికే రూ.160 కోట్లను డిపాజిట్, గ్యారంటీ కమీషన్లుగా గాయత్రి ప్రాజెక్ట్స్ పెట్టింది. ఆస్తుల అమ్మకం, మదుపరుల నుంచి నిధుల సమీకరణల ద్వారా మిగతా నగదు చెల్లింపులు (రూ.1,040 కోట్లు) జరుగనున్నాయి.

మోదీ సర్కారు హయాంలో..

2015లోనే గాయత్రి ప్రాజెక్ట్స్‌ను ఆర్థిక, న్యాయపరమైన ఇబ్బందులు చుట్టుముట్టినట్టు చెప్తున్నారు. అయినప్పటికీ అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న ఆ సంస్థకు మోదీ సర్కారు పెద్ద ఎత్తున వివిధ రంగాల్లో ప్రాజెక్టులను కట్టబెట్టడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ అవినీతిపై గట్టిగా ఆరోపణలు చేసే బీజేపీ అగ్ర నేతలు.. తమకు అనుకూలంగా ఉంటే పార్టీలకతీతంగా మైత్రిని కొనసాగిస్తామని చెప్పకనే చెప్పారు. అయితే కేంద్రం తీసుకున్న అడ్డగోలు నిర్ణయాలు.. పలు కీలక ప్రాజెక్టులకు అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితుల్ని తెచ్చిపెట్టాయి. ఇందుకు ఉదాహరణగా హైదరాబాద్‌లోని ఉప్పల్-నారపల్లి ఫ్లైఓవర్‌నే చెప్పుకోవచ్చు. జాతీయ రహదారి 163పై చేపట్టిన ఈ నిర్మాణం బాధ్యతల్ని 2018లో రూ.425 కోట్లకు గాయత్రి గెల్చుకున్నది. కానీ మధ్యలోనే ఆగిపోయింది. దీనిపై సర్వత్రా విమర్శలు వస్తున్నా.. కాంట్రాక్టర్‌ను మార్చాలని డిమాండ్లున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా ఈ ఏడాది మే నెలలో ఫ్లైఓవర్‌ను 10 నెలల్లో పూర్తి చేస్తామంటూ పరోక్షంగా గాయత్రీకి సంబంధిత కేంద్ర మంత్రి మద్దతివ్వడం విశేషం. ఇలా దివాలా తీసిన సంస్థకు ఎన్‌హెచ్‌ఏఐ నుంచి అనేక ప్రాజెక్టులు వచ్చాయి. అంతేగాక ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పలు నీటిపారుదల ప్రాజెక్ట్‌లనూ మోదీ సర్కారు అందించింది. కేవలం ఆరేండ్లలోనే రూ.20వేల కోట్లకుపైగా ప్రాజెక్టులను సొంతంగా, ఆయా సంస్థలతో కలిసి గాయత్రీ ప్రాజెక్ట్స్ సంస్థ పొందింది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

రేపటి నుంచి బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

విజయవాడలో పిఎంతో సిఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభం

అమరావతి బ్యూరో : దేశ వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్కు అధికారికంగా శనివారం నుంచి ప్రారంభం కానుంది. తద్వారా బిఎస్ఎన్ఎల్ సేవల్లో అంతరాయాలు తొలగనున్నాయి. దేశ వ్యాప్తంగా 4జి నెట్‌వర్కు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనుండగా, రాష్ట్రంలో ఈ సేవలను సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు కె రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి విజయవాడలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర అధికారులు విజయవాడలో ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ హాలులో శనివారం ఉదయం 9:30 గంటలకు ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్సు ద్వారా నిర్వహించే ప్రారంభోత్సవ సభలో సిఎం చంద్రబాబు పాల్గంటారని టెలికాం రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ ఎం శేషాచలం తెలిపారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 4జి నెట్‌వర్కు సేవలను రూపొందించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 92,600 సరికొత్త స్థలాల్లో రూ.37,000 కోట్ల వ్యయంతో టవర్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు 4జి సేవలను విస్తరించనున్నట్టు తెలిపారు. 100 గ్రామాల్లోని సేవలను ప్రధాన మంత్రి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించనున్నారని వివరించారు. రాష్ట్రంలో 5,985 ప్రారతాల్లో టవర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రారతాల్లో 1,232 టవర్స్ ఏర్పాటు చేశారని వివరించారు. 2,641 మారుమూల గ్రామాలకు కూడా 4జి సేవలను విస్తరించినట్టు ఆయన తెలిపారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 15 (అన్వేషనేత్రం):

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గ్రంథాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాధి, మిలా మహదేవ్, కక్కిరేణి చంద్రశేఖర్ కార్యదర్శి రామచందర్ నాయక్, కాంగ్రెస్ కౌన్సిలర్స్, నాయకులు, సిబ్బంది నిర్మల భవాని తదితరులు పాల్గొన్నారు.

మాటకు విలువ.. విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం

గోవిందాచారి జ్ఞాపకార్థం పదో తరగతి ప్రతిభావంతులకు నగదు బహుమతులు

ప్రథమ బహుమతి రూ.10 వేలు.. ద్వితీయ బహుమతి రూ.5 వేలు

ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15న బహుమతుల ప్రదానం

అన్వేషనేత్రం,నాగార్జునసాగర్ :

మాట ఇవ్వడం సులువు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మాత్రం అరుదు. తాము ఇచ్చిన మాటకు కట్టుబడి, ఓ మహనీయుడి జ్ఞాపకాన్ని విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపెట్టిన కుటుంబంగా వంగాల గోవిందాచారి కుటుంబం ఆదర్శంగా నిలిచింది. గతంలో ఇచ్చిన మాట ప్రకారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు

నగదు బహుమతులు అందజేసి తమ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు.నల్గొండ జిల్లా పెద్దవూర మండలం పెద్దగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో వంగాల గోవిందాచారి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించారు. గోవిందాచారి ధర్మపత్ని పద్మ, కుమారులు రేణుకుమార్, మనీషా, శివకుమార్, జ్యోతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రథమ బహుమతిగా రూ.10,000, ద్వితీయ బహుమతిగా రూ.5,000 అందజేశారు. ప్రథమ బహుమతిని పిట్టల శివాని, ద్వితీయ బహుమతిని రాగం వెన్నెల అందుకున్నారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి చిన్న వయసులోనే ప్రోత్సాహం అందించడం వారి భవిష్యత్ లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. కేవలం జ్ఞాపకాలను స్మరించుకోవడమే కాకుండా, ఆ జ్ఞాపకాన్ని విద్యార్థుల ప్రగతికి ఉపయోగపడే కార్యక్రమంగా మలచడం అభినందనీయమన్నారు. గోవిందాచారి కుటుంబ సభ్యులు గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15న బహుమతులు అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మాట నిలబెట్టుకోవడంతో పాటు గ్రామంలోని విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని, చదువుపై ఆసక్తిని పెంచే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆదర్శనీయమని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ పోషం రమణమ్మ, కోటి రెడ్డి, ఉప సర్పంచ్ రేణుక, కృష్ణయ్య యాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లోజు శ్రీనివాసాచారి, గ్రామ పెద్దలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. జ్ఞాపకార్థం కార్యక్రమం అంటే కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడం కాదు.. ఆ జ్ఞాపకాన్ని భవిష్యత్ తరాల ఎదుగుదలకు బాటగా మార్చడమే నిజమైన నివాళి. ఆ దిశగా వంగాల గోవిందాచారి కుటుంబం చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని పేర్కొన్నారు.

ఉత్తమ తహసీల్దార్‌గా అద్దంకి నరేష్‌కు ప్రశంస పత్రం అందజేత

సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న అద్దంకి నరేష్

డిప్యూటీ తాసిల్దార్ రామారావు

మణుగూరు, ఆగస్టు 15 (అన్వేషనేత్రం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, ఉత్తమ సేవలు అందించినందుకు మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్ ఉత్తమ తహసీల్దార్‌గా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చేతుల మీదుగా అద్దంకి నరేష్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.
ప్రజలకు రెవెన్యూ సేవలను వేగవంతంగా అందించడంతో పాటు, విధి నిర్వహణలోఅంకితభావంతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు ఆయనను అభినందించారు. ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంస పత్రం అందుకోవడం పట్ల పలువురు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ప్రశంస పత్రాలు అందుకున్న అధికారులు మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ఉత్తమ సేవలు అందించిన డిప్యూటీ తహసీల్దార్ రామారావు, జిపిఓ లక్ష్మణరావు, ఓఎస్ వెంకటేశ్వర్లులకు కూడా సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషిని సబ్ కలెక్టర్ అభినందించారు. ఉత్తమ సేవలకు లభించిన ఈ గుర్తింపు మరింత బాధ్యతతో పనిచేసేందుకు స్ఫూర్తినిస్తుందని అధికారులు పేర్కొన్నారు.

రాజకీయాలకతీతంగా సూర్యాపేట అభివృద్ధికి కృషి

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 15 (అన్వేషనేత్రం):

సూర్యాపేట జిల్లాను రాజకీయాలకి అతీతంగా సర్వతో ముఖాభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తునని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నూతన పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు శనివారం నిర్వహించిన 80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పి కే నరసింహ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పోలీసులచే గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాలాపన,

తెలంగాణ రాష్ట్రీయ గీతాలాపన ఆలపించారు. తదుపరి ప్రజలని ఉద్దేశించి ప్రసంగిస్తు ప్రియమైన జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ఉద్యమకారులకు, జిల్లాన్యాయమూర్తులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, పాత్రికేయులకు, కార్మిక, కర్షక, విద్యార్థిని విద్యార్థులు, ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచిన మనం.. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశ అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అస్పృశ్యత, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని,మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి అర్థం, పరమార్థం చేకూర్చే ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నమని ఈ పవిత్రమైన రోజున ఆ త్యాగధనులకు మనస్ఫూర్తిగా జోహార్లు అర్పిస్తూ, అట్టి మహనీయుల స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ, పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేయడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం మన జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మరియు పథకాల ప్రగతిని మీకు

తెలియజేయడానికి నేనెంతో సంతోషిస్తున్నాను.

ప్రజా సంక్షేమ కార్యక్రమాలు:-

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన సంక్షేమ కార్యక్రమాలు సూర్యాపేట జిల్లాలో పెద్ద సంఖ్యలో కుటుంబాలకు చేరుతున్నాయి. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు సుమారు 5 కోట్ల 68 లక్షల మహిళా ప్రయాణాలు జరిగాయి. దీని ద్వారా మహిళలకు సుమారు రూ.343 కోట్ల 87 లక్షల మేర ఆర్థిక ప్రయోజనం కలిగింది. ఈ కార్యక్రమం మహిళలకు ప్రయాణ ఖర్చు తగ్గడం తో పాటు విద్య, ఉద్యోగం, వైద్యం, ఉపాధి మరియు కుటుంబ అవసరాల కోసం వారి ప్రయాణ సౌలభ్యాన్ని పెంచింది. అదేవిధంగా రూ.500కు ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా జిల్లాలో 5 లక్షల 52 వేలకుపైగా సిలిండర్లు పంపిణీ చేసి, రూ.15 కోట్ల 26 లక్షల సబ్సిడీని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. గృహ జ్యోతి పథకం కింద 200 ట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని జిల్లాలో ఒక లక్ష 91 వేలకు పైగా కుటుంబాలు పొందుతున్నాయి. 2026 జనవరి నుంచి జూలై వరకు ఇందుకు రూ.42 కోట్ల 49 లక్షల సబ్సిడీ అందించడం ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం కింద జిల్లాకు ఇప్పటివరకు 12,868 గృహాలు కేటాయించగా, 7,928 గృహాలు మంజూరు చేయబడ్డాయి. వాటిలో 6 వేలకుపైగా గృహాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. లబ్దిదారుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.167 కోట్లు జమ చేయడం జరిగింది.
హుజూర్నగర్ లో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న 2,160 గృహాల ప్రాజెక్టును పూర్తి చేసి, అవసరమైన మౌలిక వసతులను సమకూర్చే పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఇందుకు అదనంగా రూ.20 కోట్లు మంజూరు చేయడం జరిగింది.జిల్లాలో 3,225 రెండు పడక గదుల గృహాలు పూర్తికాగా, వాటిలో 2,875 గృహాలను లబ్ధిదారులకు అందించడం జరిగింది.
సొంత ఇల్లు ఒక కుటుంబానికి కేవలం నివాసం మాత్రమే కాదు; అది భద్రతను, గౌరవాన్ని, భవిష్యత్తుపై నమ్మకాన్ని

కల్పిస్తుంది.

ఆహార భద్రత మరియు పౌర సరఫరాలు :-

ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతల్లో ఒకటి.
సన్నబియ్యం పంపిణీ ద్వారా జిల్లాలో 3 లక్షల 72 వేలకుపైగా ఆహార భద్రత కార్డుదారులకు నాణ్యమైన బియ్యం అందించడం జరుగుతోంది. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత సులభంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమాన్ని గౌరవ ముఖ్య మంత్రి గారు నేడు సంగారెడ్డి జిల్లాలో అధికారికంగా ప్రారంభించనున్నారు. మన జిల్లాకు 3 లక్షల 71 వేలకుపైగా స్మార్ట్ రేషన్ కార్డులు అందాయి రేపు పంపిణీ చేయడం జరుగుతుంది.
ఒకవైపు వినియోగదారులకు ఆహార భద్రత కల్పిస్తూనే, మరోవైపు రైతులు పండించిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోంది.
2025-26 యాసంగిలో జిల్లాలో 314 కొనుగోలు కేంద్రాల ద్వారా 66 వేల 695 మంది రైతుల నుంచి సుమారు 3 లక్షల 77 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.901 కోట్లతో కొనుగోలు చేయడం జరిగింది.
2025-26 వానాకాలంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ కింద రూ.118 కోట్ల 41 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.
గత ఏడాది తెలంగాణ రాష్ట్రంలో వరి సాగు, ధాన్యం ఉత్పత్తి మరియు ప్రభుత్వ కొనుగోళ్లు దేశంలోనే అత్యధిక స్థాయిలో నమోదయ్యాయి. ఆహార భద్రత ద్వారా వినియోగదారులకు నాణ్యమైన బియ్యాన్ని అందించడంతో పాటు, రైతులు పండించిన ధాన్యాన్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేయడం, సన్న ధాన్యానికి అదనంగా బోనస్ అందించడం ద్వారా వినియోగదారుల సంక్షేమం మరియు రైతు సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

మువ్వన్నెల జెండా రెపరెపలు....

పలు కార్యాలయాలలో ఘనంగా మణుగూరులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

మణుగూరు,ఆగస్టు 15 : (అన్వేషనేత్రం

)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరు పట్టణంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, ప్రజా సంస్థలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలాపనతో మణుగూరు మార్మోగింది.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాల సాధనకు కృషి చేయడంతో పాటు దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

డీఎస్పీ కార్యాలయంలో....

డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం సైనికులు, పోలీసులు చేస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. యువత దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.

మణుగూరుపోలీస్‌స్టేషన్‌లో...

మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ ఐక్యత, శాంతి, భద్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

తహసీల్దార్ కార్యాలయంలో.. అద్దంకి నరేష్

మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అద్దంకి నరేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడిలో దేశభక్తిని పెంపొందించే పర్వదినమని అన్నారు. ప్రజలకు అంకితభావంతో సేవలందించడమే ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన బాధ్యత అని

పేర్కొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన మణుగూరు నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో....

పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సింగరేణి జీఎం దుర్గం రామచందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో..

ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొన్న చిన్నారులకు బహుమతులను అందజేశారు. పిల్లల్లో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో.. మహిళలకు చీరల పంపిణీ

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. సమాజ సేవలో భాగంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించాలని నిర్వాహకులు తెలిపారు.

జాతీయ గీతంతో మార్మోగిన మణుగూరు

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశభక్తి నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు, ఉద్యోగులు, ప్రజలు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు.

మహనీయుల త్యాగమే నేటి స్వేచ్ఛ స్వాతంత్ర్య .. ఎమ్మార్వో హేమలత

వేములపల్లి,అన్వేషనేత్రం :

ముప్పన్నెల జెండా మురిసింది. మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో హేమలత ముప్పన్నెల పతాకాన్ని ఆవిష్కరించి మహానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి..80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల ప్రాణార్పణం కారణంగా నేటి స్వాతంత్ర దినోత్సవాన్ని స్వేచ్ఛ పూరిత వాతావరణం లో జరుపుకుంటున్నట్లు చెప్పారు.ఈ స్వాతంత్ర ఫలాలు వృధా కాకుండా దేశ అభివృద్ధికి అంతా పాటుపడాలన్నారు.మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ తెలుసుకోవాల్సింది, సాధించుకోవాల్సింది ఎంతో ఉందన్నారు.మహిళలు బయటి ప్రపంచాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ఉండాలి.80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై డి వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచ్ పుట్టల సందీప్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ సలహాదారుడు పుట్టల కృపయ్య,రావు ఎల్లారెడ్డి,మాలి కాంతారెడ్డి,దైద గిరి,రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది,నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లాలో రెచ్చిపోయిన భూ అక్రమదారులు

పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు

సూర్యాపేట జిల్లా ప్రకృతి ఆగస్టు 15 (అన్వేషనేత్రం):

సూర్యాపేట చివ్వెంల మండలం కొండల్ రాయనిగూడెంలో శాంతిభద్రతలు క్షీణించాయనడానికి ఇరవై గజాల వివాదమే నిదర్శనం... బాధితుడి కుటుంబ సభ్యులు వివరాలు మేరకు.... వాస్తు సరిలేదని వదిలేసిన చిన్న స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించడమే కాకుండా, అడ్డుకున్న వ్యక్తిపై హత్యాప్రయత్నానికి పాల్పడటం అత్యంత హేయం. చందుపట్ల జయరాజు అనే అరాచకవాది జరిపిన ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన పరికల దాసు సూర్యాపేట ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతుంటే, స్థానిక ఎస్సై నిర్లక్ష్యంగా వ్యవహరించడం విస్మయానికి గురి చేస్తుంది. బాధితుడు మొరపెట్టుకున్నా పట్టించుకోని పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నిందితుడు జయరాజును కఠినంగా శిక్షించాలని మరియు బాధితుడి కుటుంబానికి తక్షణ రక్షణ కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రకాశం బజార్‌లో వెన్నెల జ్యూయలరీ ప్రారంభం

బంగారు, వెండి ఆభరణాలతో పాటు పట్టు వస్త్రాలు, దుస్తుల సామగ్రి ఒకే చోట

తరుగు, తయారీ రుసుములు లేకుండా విక్రయాలు.. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక రాయితీలు

నల్లగొండ, ఆగష్టు 14 (అన్వేషనేత్రం ప్రతినిధి): పట్టణంలోని ప్రకాశం బజార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వెన్నెల జ్యూయలరీ అండ్ శారీస్ దుకాణాన్ని నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలకు అవసరమైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు పట్టు వస్త్రాలు, దుస్తుల తయారీ సామగ్రిని ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఎలాంటి తరుగు, తయారీ రుసుములు లేకుండా బంగారు, వెండి ఆభరణాల విక్రయాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక రాయితీలు కల్పించడం సంతోషకరమని, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఉప మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ, నల్లగొండ మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి, ఏదుళ్ల మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్లు రఫీ ఉద్దీన్ హాజీ, యమ కవితా దయాకర్, మాజీ కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, ఫసాహత్ అలీ బాబా, వెన్నెల సారీస్ అధినేత చొక్కారపు వెంకన్న, మాధవి, సాయి నిఖిల్, వెన్నెల, మిర్యాల దేవేందర్, వినోద్, భజరంగ్, నిర్మల, ప్రీతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డుతో సంక్షేమ పథకాలు

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, అన్వేషనేత్రం :

నల్గొండ జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,నల్గొండ జిల్లాకు చెందిన పలువురు శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎంపీ కుందూర్ రఘువీర్ రెడ్డి తో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని,స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత పారదర్శకంగా,సులభంగా పౌర సరఫరాల సేవలు అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు మిర్యాలగూడ నియోజకవర్గం అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ఏపీ డి. నరసింహారావుకు ఘన సత్కారం

డీఆర్‌డీఏ శాఖ తరఫున ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రదానం

నల్లగొండ, ఆగస్టు 15(అన్వేషనేత్రం ప్రతినిధి): డీఆర్‌డీఏ (జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ) శాఖకు విశిష్ట సేవలు అందిస్తూ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసిన ఏపీ డి. నరసింహారావును ఘనంగా సత్కరించారు. శాఖ అభివృద్ధికి, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన చూపిన చొరవను గుర్తిస్తూ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు నరసింహారావు సేవలను కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరువ చేయడంలో ఆయన చూపిన అంకితభావం, సమర్థత అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సేవలో ఆయన మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అవార్డు ప్రదానోత్సవంలో నరసింహారావును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

నల్లగొండలో 'రెన్సీ కిచెన్' గ్రాండ్ ఓపెనింగ్

నల్లగొండ, ఆగష్టు 15 (అన్వేషనేత్రం ప్రతినిధి): పట్టణంలోని శివాజీ నగర్ రోడ్డులో ఎన్‌టీఆర్ విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'రెన్సీ కిచెన్' రెస్టారెంట్ గ్రాండ్ ఓపెనింగ్ శనివారం ఘనంగా జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్యశ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, అతిథులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. 'రెన్సీ కిచెన్'లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా రెస్టారెంట్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వీపూరి శ్రీనివాస్, వీపూరి శశికాంత్ మాట్లాడుతూ రెస్టారెంట్‌కు ప్రజలు, శ్రేయోభిలాషులు ఆదరాభిమానాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి ఆహ్వానకులుగా వీపూరి శ్రీనివాస్, వీపూరి శశికాంత్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ జడ్పీటీసీలు గుమ్ముల మోహన్‌రెడ్డి, వంగూరు లక్ష్మయ్య, డిప్యూటీ మేయర్ మహ్మద్ ఆశ్రఫ్ అలీ అమీర్, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కార్పొరేటర్ యామ దయాకర్ కవిత, ఎం.డి. ఇబ్రహీం,మురళీకృష్ణ, లక్ష్మీనారాయణ ఆర్ఎం, శ్రీకాంత్ ఎస్ఓ (ఎం.డి.), బి. శ్రీకరన్ ఏఎస్ఓ, శ్రీనివాస్ ఏఎస్ఓ, శ్రీ మురుగన్ ఫి (హెచ్‌వైడీ). తదితరులు ప్రజలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ అన్వేషనేత్రం :

మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ వర్డ్ అండ్ డీడ్ పాఠశాలలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ గౌరవాన్ని చాటేలా ఘనంగా జరిగాయి.పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి.కలీంమ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పాఠశాల సిబ్బంది,విద్యార్థులు జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్వాతంత్ర్యం పోరాటంలో ఎందరో వీరులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ,దేశభక్తిని పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో ప్రతి విద్యార్థి ముందుకు సాగాలి అని తెలిపారు.విద్యార్థుల ఉపన్యాసాలు,విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు,నృత్యాలు,వివిధ సంస్కృతుల,జాతీయ నాయకుల వేషధారణలో వచ్చి ప్రదర్శించినలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందాలి విద్యార్థుల్లో స్నేహపూర్వకమైన పోటీతత్వం పెంపొంది భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రిన్సిపాల్ అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.కన్నుల పండువగా సాగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నజీజా,రిజ్వానా,అభిబా,షబానా,హారిక,ఆసియా,సుమలత,రాజశేఖర్,విద్యార్థులు, పాల్గొన్నారు.



నిర్మల్ లో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ వేముల వీరేశంగారు ప్రారంభించారు సాంకేతికతతో సంక్షేమ పథకాలు అర్హులకు సులభంగా అందుతాయన్న ప్రభుత్వ విప్

నిర్మల్ పట్టణంలోని సాగర్ కన్వెన్షన్‌లో శనివారం డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు అందనున్న సేవలు, వాటి వినియోగం మరియు ప్రయోజనాలను వివరించారు. ఆధునిక సాంకేతికతను ప్రజా సేవల్లో మరింత విస్తృతంగా వినియోగిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సులభంగా, పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డిజిటల్ కార్డుల వల్ల మధ్యలో దళారుల ప్రమేయం ఉండదని, లబ్ధిదారులకు నేరుగా ప్రభుత్వ సహాయం అందుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఈ కొత్త విధానాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పథకాల ఫలాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రేషన్ డీలర్లు, సంబంధిత శాఖల సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గం
ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం తిరుమలగిరి నందు 80 వ, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ????జాతీయ పతా కావిష్కరణ ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసిన,
తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు

తుంగతుర్తి నియోజకవర్గం
ఈరోజు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం తుంగతుర్తి నందు 80 వ, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ????జాతీయ పతా కావిష్కరణ ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసిన,
తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు గారు

దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చి, బ్రిటిష్‌వారిని దేశం నుంచి పారిపోయేలా చేసిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ..

దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..



స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలు అమోఘం: తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్

వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షురాలు డాక్టర్ జి. నిర్మల
ఉద్యోగుల సమస్యలు, బకాయిలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి!
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు డాక్టర్ జి. నిర్మల జాతీయ జెండాను ఆవిష్కరించి, ఉద్యోగులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. నిర్మల మాట్లాడుతూ -- – "మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవుతున్న శుభతరుణంలో, దేశ ప్రజలందరూ స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో జీవిస్తున్నారంటే దాని వెనుక ఎంతో మంది మహనీయుల, స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగాలు ఉన్నాయి. వారి త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై స్పందిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి పలు కీలక విజ్ఞప్తులు చేశారు: డిఏ

(ణూా) విడుదల: ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 6 డిఏ (ణూా) లను తక్షణమే విడుదల చలి. పిఆర్‌సి (ఖ్ర=జ) ప్రకటన: ఉద్యోగ వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కొత్త పిఆర్‌సి (ఖ్ర=జ) ని వెంటనే ప్రకటించాలి.
సిపిఎస్ రద్దు – ఓపిఎస్ పునరుద్ధరణ: సీపీఎస్ (జూూ) విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఙ్రూ) పునరుద్ధరించాలి. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు: రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బెనిఫిట్స్ (ఎలాంటి జాప్యం లేకుండా) వెంటనే అందజేయాలి. బకాయిల చెల్లింపు: ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల బకాయిలను (ఖాతీతీఖుతీం) త్వరితగతిన విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
పాల్గొన్న నాయకులు:
ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఛైర్మన్ సంపత్ కుమారస్వామి, వైస్ ఛైర్మన్ గడ్డం బాలస్వామి, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ కంకోటి మల్లేష్, ట్రెజరర్ ఆనంద్ యాదవ్, నాయకులు నర్సింగరావు, జ్ఞాన ప్రకాష్, మధుసూదన్ మరియు ఇతర ముఖ్య నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఇట్లు,
ణతీ. +. చీఖతీఖుశ్రీఖ, ఖాతీవంఖఖనవత్,
తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్, సెంట్రల్ అసోసియేషన్, బషీర్ బాగ్,
హైదరాబాద్.

నిర్మల్ జిల్లా కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ నిర్మల్ పట్టణం స్టేడియంలో ఘనంగా వేడుకలు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు హాజరయ్యారు. ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.
ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారి సందేశం ముఖ్యాంశాలు:
1. త్యాగాల స్మరణ:
స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఆ స్ఫూర్తితో ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
2. జిల్లా ప్రగతి నివేదిక:

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, మహిళా సాధికారత రంగాల్లో జిల్లా సాధించిన ప్రగతిని తెలిపారు.
3. మహిళా సాధికారతకు పెద్దపీట:
జిల్లా మహిళా సంఘాలకు రూ.50 కోట్ల విలువైన చెక్కును అందజేశారు. మహిళల ఆర్థిక బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించారు.
4. ఉత్తమ సేవలకు ప్రశంసలు:
వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.
5. సాంస్కృతిక కార్యక్రమాలు:
వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను అభినందించారు.
ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల స్టాల్స్‌ను సందర్శించి, ప్రజలకు పథకాలు మరింత సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గారు , నిర్మల్ ఎమ్మెల్యే ఎల్లేటి మహేశ్వర్ రెడ్డి గారు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నరసింహ గారిని బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో శాలువాతో సన్మానించి నా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల ఐలేష్ యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నా రోజు రత్నం చారి రాష్ట్ర ఉపాధ్యక్షులు లగిశెట్టి అశోక్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమాకుల కిరణ్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల మల్లేష్ యాదవ్ బీసీ నాయకులు మల్లేష్ యాదవ్ మరియు లంబ స్వామి తదితరులు పాల్గొన్నారు జై బిసి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు ????

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం.
స్వేచ్ఛ, సమానత్వం, ఐక్యతే మన దేశ బలం.
మన దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదాం.
దేశం కోసం నిజాయితీగా పనిచేస్తూ, ప్రజల సంక్షేమానికి కృషి చేద్దాం.
మన జాతీయ జెండా ఎల్లప్పుడూ గర్వంగా రెపరెపలాడాలని కోరుకుంటూ...
మీ అందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు! ????

--- గడ్డం సాగర్ రెడ్డి
డిసిసి ప్రధాన కార్యదర్శి, నల్గొండ జిల్లా



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ క్షేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట



పోర్చుగల్ టీ20 జట్టు
కెప్టెన్‌గా మోసెస్ హెన్రిక్స్

క్రికెట్ ప్రపంచంలో ఆస్ట్రేలియా తరఫున సుదీర్ఘ కాలం పాటు ఆల్ రౌండర్‌గా సేవలందించిన మోసెస్ హెన్రిక్స్ తన కెరీర్‌లో అత్యంత ఆసక్తికరమైన రెండో అధ్యాయాన్ని ప్రారంభించాడు. ఇన్నాళ్లు ఆస్ట్రేలియా తరఫున క్రికెట్ ఆడిన అతడు.. ఇప్పుడు మరో దేశ జాతీయ జట్టుకు కెప్టెన్ అయ్యాడు. ఈ మేరకు పోర్చుగల్ జాతీయ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా హెన్రిక్స్‌ను నియమిస్తూ పోర్చుగల్ క్రికెట్ బోర్డు ప్రకటన విడుదల చేసింది. అతడి సారథ్యంలోనే పోర్చుగల్ జట్టు 2028 టీ20 వరల్డ్ కప్ యూరప్ సబ్-రీజినల్ క్వాలిఫయర్ 'సి'లో తలపడనుంది. ఫిన్‌లాండ్ వేదికగా ఆగస్టు 14 నుంచి 21 వరకు ఈ టోర్నీ జరగనుంది. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో జన్మించిన పోర్చుగల్‌లోని 'మదీరా' దీవిలోనే హెన్రిక్స్ జన్మించాడు. చిన్నతనంలో కుటుంబంతో కలిసి ఆస్ట్రేలియాకు వలస వెళ్లాడు. ఆస్ట్రేలియా జాతీయ జట్టు తరఫున 4 టెస్టులు, 16 వన్డేలు, 24 టీ20 మ్యాచ్‌లు ఆడాడు మోసెస్ హెన్రిక్స్. న్యూ సౌత్ వేల్స్, బిగ్ బాష్ లీగ్‌లో సిడ్నీ సిక్సర్స్ తరఫున ఆడాడు. అంతేకాకుండా సిడ్నీ సిక్సర్స్ జట్టుకు వరుసగా 2019-20, 2020-21 సీజన్లలో కెప్టెన్‌గా టైటిళ్లు సాధించి పెట్టాడు. 2021లో బంగ్లాదేశ్‌తో ఆసీస్ తరఫున తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. మూడేళ్ల కూలింగ్-ఆఫ్ పీరియడ్ పూర్తి చేసుకుని పోర్చుగల్ తరఫున ఆడే అర్హత సాధించాడు. గత నెలలోనే ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన 39 ఏళ్ల హెన్రిక్స్, తన జన్మభూమి అయిన పోర్చుగల్‌కు ఆడాలనే నిర్ణయాన్ని వెల్లడించాడు. అయితే కేవలం ఆటగాడిగానే కాకుండా బోర్డు అతనికి ఏకంగా జట్టు నాయకత్వ పగ్గాలను అప్పగించింది.ఐసీసీ నిబంధనల ప్రకారం ఈ టోర్నీ ఫైనల్ గెలిచిన జట్టు యూరోపియన్ రీజినల్ క్వాలిఫయర్ రౌండ్‌కు చేరుకుంటుంది. అక్కడ స్కాట్లాండ్, జెర్సీ, డెన్మార్క్ వంటి బలమైన జట్లతో పోటీపడి టాప్-2లో నిలిస్తే గ్లోబల్ క్వాలిఫయర్ ద్వారా 2028లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వేదికలుగా జరగబోయే ప్రధాన టీ20 వరల్డ్ కప్‌నకు పోర్చుగల్ అర్హత సాధించవచ్చు. బిగ్‌బాష్ లీగ్, ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్‌లో విశేష అనుభవం ఉన్న మోసెస్ హెన్రిక్స్ సారథ్యంలో అసోసియేట్ దేశమైన పోర్చుగల్ క్రికెట్ ఎలాంటి ప్రదర్శన చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి హార్దిక్ పాండ్యా?

ఐపీఎల్ 2027 మినీ వేలానికి ముందు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ట్రేడింగ్ హాట్ టాపిక్‌గా మారింది. హార్దిక్ ట్రేడింగ్ గురించి పూటకో వార్త తెరపైకి వస్తుంది. పేలవ ప్రదర్శన నేపథ్యంలో ముంబై ఇండియన్స్‌ను వీడేందుకు హార్దిక్ పాండ్యా సిద్ధమవ్వగా.. అతన్ని తీసుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపిస్తున్నాయి. మరోవైపు హార్దిక్ పాండ్యాను అడ్డుపెట్టుకొని తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం ఆయా ఫ్రాంచైజీలతో ముంబై ఇండియన్స్ సంప్రదింపులు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో రోజుకో ఫ్రాంచైజీలో హార్దిక్ పాండ్యా చేరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ముందుగా చెన్నై సూపర్ కింగ్స్‌తో హార్దిక్ పాండ్యా ట్రేడ్ డీల్స్ జరిపిన ముంబై ఇండియన్స్ ఆ తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్, కేకేఆర్‌తో చర్చలు జరిపినట్లు ప్రచారం జరిగింది. హార్దిక్ పాండ్యా తన పాత ఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించాడని, అతన్ని తీసుకునేందుకు ఆఫ్రాంచైజీ కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. కానీ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ అడగడంతో అతని ట్రేడ్ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి చేరేందుకు హార్దిక్ పాండ్యా సిద్ధమయ్యాడని సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. ఎక్స్ వేదికగా హార్దిక్ పాండ్యా ఫొటోను ఢిల్లీ క్యాపిటల్స్ షేర్ చేయడం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. గాయంతో భారత జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. ప్రస్తుతం బెంగళూరులోని బీసీసీఐ సీఓఈలో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి కష్టపడుతున్నాడు. అయితే ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల జట్టు ఆల్‌రౌండర్ మిన్ను మణి కూడా సీఓఈలోనే రిహాబిలిటేషన్ తీసుకుంటుంది.

దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని భారత దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ అన్నాడు. దేశవాళీ క్రికెట్ ఆడని భారత ఆటగాళ్ల పట్ల బీసీసీఐ కఠినంగా వ్యవహరించాలని సూచించాడు. గత రెండేళ్లుగా స్పిన్ బౌలింగ్ ఎదుర్కోవడంలో టీమిండియా తడబడుతోంది. ముఖ్యంగా యువ ఆటగాళ్ల సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడలేకనే టీమిండియా సొంతగడ్డపై న్యూజిలాండ్, సౌతాఫ్రికా చేతుల్లో క్లీన్ స్వీప్ అయ్యింది. అయితే టెస్ట్‌ల్లో టీమిండియా ఘోర వైఫల్యానికి స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడలేకపోవడమే ప్రధాన కారణమని కపిల్ దేవ్ అన్నాడు. అగ్రశ్రేణి ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండటంతోనే స్పిన్ బౌలింగ్‌ను సరిగ్గా ఆడలేకపోతున్నారని అభిప్రాయపడ్డాడు. 'దేశవాళీ క్రికెట్ ఆడటం చాలా ముఖ్యం. టాప్ క్లాస్ ప్లేయర్లు తగినంతగా దేశవాళీ క్రికెట్ ఆడకపోవడం వల్లే భారత జట్లు స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో ఇబ్బంది పడుతున్నాయి. ఈ విషయంలో బీసీసీఐ కఠినంగా వ్యవహరించి అందరూ దేశవాళీ రెడ్ బాల్ క్రికెట్ ఆడేలా చూడాలి. దాంతో టాప్ క్లాస్ ఆటగాళ్ల నుంచి ఎంతో నేర్చుకునే అవకాశం కుర్రాళ్లకు లభిస్తోంది. ఈ మధ్య భారత్ ఎక్కువగా టీ20లు, వన్డేలు ఆడుతోంది. టెస్ట్ క్రికెట్ పూర్తిగా భిన్నమైదని. ఈ సమస్యను అధిగమించడానికి ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనాలి. టీ20 మ్యాచ్‌లు పెరిగినందున పేసర్లు గాయాల బారిన పడకుండా వారి వర్క్‌లోడ్‌పై బీసీసీఐ ఫోకస్ పెట్టాలి.'అని సూచించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా రెండు టెస్ట్‌ల సిరీస్ కోసం టీమిండియా శ్రీలంక పర్యటనకు వెళ్లింది. ఆగస్ట్ 15 నుంచి ఈ సిరీస్ మొదలవ్వనుంది. గాలే వేదికగా తొలి టెస్ట్ జరగనుంది. డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ సిరీస్‌ను టీమిండియా 2-0తో క్లీన్ స్వీప్ చేయాలి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ క్షేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



గతంలో జరిగిన
తప్పలకు క్షమించండి

తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుకలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్‌తో తలెత్తిన విభేదాలు మరియు వివాదాల పట్ల జానీ మాస్టర్ బహిరంగంగా క్షమాపణలు కోరారు. గత కాలపు పొరపాట్లను పక్కనపెట్టి మళ్లీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించుకున్నామని, కొంతకాలం అసోసియేషన్‌కు దూరంగా ఉన్నప్పటికీ మళ్లీ అందరితో కలిసి పనిచేసేందుకు వచ్చానని ఆయన స్పష్టం చేశారు. ఇకపై అందరం ఒకే కుటుంబంలా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిర్మాతలు ఇచ్చే పారితోషికాలు డ్యాన్సర్లకు పూర్తిగా అందడం లేదనే తీవ్ర ఆవేదనతోనే గతంలో తాను మాట్లాడాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఇదే అంశంపై మెగాస్టార్ చిరంజీవిని కలిసినప్పుడు, ఆయన ఎంతో సానుకూలంగా స్పందించి సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో తన మాటల ద్వారా ఎవరికైనా మనస్తాపం కలిగి ఉంటే, లేదా తెలిసీ తెలియక ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే పెద్ద మనసుతో క్షమించాలని ఇండస్ట్రీ పెద్దలను జానీ మాస్టర్ కోరారు. తండ్రి కోప్పడినా చివరికి పిల్లలను దగ్గరకు తీసుకున్నట్లే, సినీ పరిశ్రమ పెద్దలు మరియు నిర్మాతల మండలి డ్యాన్సర్ల అసోసియేషన్‌ను కలుపుకొని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మిస్సింగ్ మేఘన..పిల్లపిల్ల పిల్ల సాంగ్ రిలీజ్

టాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో ప్రయోగాత్మక చిత్రాలతో పాటు సరికొత్త కథాంశాలతో ప్రేక్షకులను అలరించేందుకు వస్తోన్న తాజా థ్రిల్లర్ చిత్రం 'మిస్సింగ్ మేఘన'. ఫస్ట్ కాపి మూవీస్ మరియు కేడి / కో సంయుక్త బ్యానర్లపై పంచుమర్తి నరేష్ బాబు నిర్మాతగా వ్యవహరిస్తోన్న ఈ చిత్రానికి వాచస్పతి దర్శకత్వం వహిస్తున్నారు. రామ్ కార్తీక్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు మరింత జోరందుకున్నాయి. సినిమాలోని ఫస్ట్ సింగిల్ అయిన 'పిల్ల పిల్ల పిల్ల' లిరికల్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను టాలీవుడ్ ప్రముఖ లెజెండరీ ప్రొడ్యూసర్ సురేష్ బాబు ప్రారంభించారు. రామానాయుడు స్టూడియోస్‌లో జరిగిన ఈ వేడుకకు నైపుణ్యం కలిగిన సినీ ప్రముఖులు, చిత్ర యూనిట్ సభ్యులు మరియు నిర్మాత బెక్కం వేణుగోపాల్ హాజరయ్యారు. సురేష్ బాబు తన గో÷-డలెన్ హ్యాండ్‌తో పాటను విడుదల చేసి చిత్ర బృందానికి ఘన విజయం సాధించాలని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దర్శకుడు వాచస్పతి మాట్లాడుతూ, సురేష్ ప్రొడక్షన్స్ కి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్న ప్రత్యేక స్థానం గురించి కొనియాడారు. తమ సినిమా ఫస్ట్ సాంగ్ సురేష్ బాబు గారి చేతుల మీదుగా లాంచ్ కావడం ఎంతో ఆనందంగా ఉందని, నన్ను నమ్మి అవకాశం కల్పించిన నిర్మాత నరేష్ బాబుకు, కో-ప్రొడ్యూసర్ శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రంలో అద్భుతమైన పాటలు అందించిన సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధృవన్‌కు మరియు ఈ పాటకు ప్రాణం పోసిన ప్రముఖ గాయకుడు జావేద్ అలీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నిర్మాత నరేష్ బాబు మాట్లాడుతూ, తమ సినిమా ప్రారంభోత్సవం కూడా రామానాయుడు స్టూడియోలోనే జరిగిందని, ఇప్పుడు అదే స్టూడియోలో లెజెండరీ ప్రొడ్యూసర్ సురేష్ బాబు చేతుల మీదుగా మొదటి పాట విడుదల కావడం సెంటిమెంట్‌గా చాలా సంతోషాన్నిస్తోందన్నారు. గతంలో వచ్చిన 'తంత్ర' సినిమా మ్యూజికల్ ఎంతటి విజయం సాధించిందో, ఈ సినిమా సంగీతం మరియు కథ కూడా అంతకంటే గొప్ప విజయాన్ని అందుకుంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధృవన్ మాట్లాడుతూ, ఈ బ్యానర్‌లో తాను చేస్తున్న రెండవ సినిమా ఇదనీ, తానే స్వయంగా పాట రాసి, సంగీతం అందించి, తన ఫేవరెట్ సింగర్ జావేద్ అలీతో పాడించడం మరపురాని అనుభూతి అని తెలిపారు. చక్కని థ్రిల్లర్ అంశాలతో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులందరినీ ఖచ్చితంగా అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో గోపరాజు రమణ, వెంప కాశి, కౌశిక్, మహిపాల్, రుచిత, నళిని, శ్రీనివాస్, అజీమ్, పండు తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434